Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



లోపలి పేజీలో శ్రీ రాముని కి నిజమైన భక్తుడు త్యాగరాజ స్వామి

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 Vol.No.02 | సంచిక:269 Issue No.269 | మంగళవారం Tuesday | జూన్ 24, 2025 24 June 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ Editor: K.Purushothamakumar | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# ఆంధ్రా అనుభవం జీవితంలో మైలురాయి లాంటిది...

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

ఉద్యోగం అనేది ఏ ప్రాంతంలో చేసినా ఆ ప్రాంత ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించుకోవడం ఎంతో ముఖ్యమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి అన్నారు.సోమవారం సాయంత్రం విజయవాడ పిఐబీ సమావేశ మందిరంలో బదిలీపై ఢిల్లీ వెళ్తున్న ఎడిజి రాజేందర్ చౌదరి కి ఆత్మీయత వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఉత్తర రాష్ట్రాల లో చాలా సంవత్సరాల పాటు పనిచేశానని కేవలం దక్షిణాది లో బెంగుళూరు,హైదరాబాద్ కేరళ కు కేవలం కొన్ని కార్యక్రమలకు హాజరు అయ్యి వెళ్ళేవాడని కానీ విజయవాడకు బదిలీ చేసినప్పుడు కొంత అసహనం గా ఫీల్ అయ్యినా భగవంతుడి ఆదేశానుసారం అనుకుని వచ్చానని అన్నారు.కానీ ఇక్కడి ప్రాంతంలోని అనేక జిల్లాలు తిరిగి ప్రజలతో మమేకం అయ్యిన తరువాత తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు చౌదరి తెలిపారు.

మిగతా 2లో

-నా 16 నెలల ఉద్యోగం ఎంతో అనుభూతినిచ్చింది..
-మొదట ఎందుకొచ్చానా అనుకొన్న..
-నాడు నా బదిలీ పై కొంత ఆలోచన పడ్డా
-తరువాత దేవుడి ఆదేశానుసారం అనుకొన్న..
-కానీ ఇక్కడి ప్రజలను చూశాక నేనెంతో సంతోషించా..
-కరువు బీడు భూముల్ని చూసా...
-ఉద్యోగం అంటే బాధ్యత..
-ప్రజలకు సంతృప్తి ఇచ్చినప్పుడే సార్ధకత ...
-ఎన్నో రాష్ట్రాలు చూసా..నాకు ఏపీ ప్రత్యేకం..
-సొంత ఇల్లు ఢిల్లీకి వెళ్తున్నా కూడా సంతోషంగా ఉన్నా..
-ఇక్కడి వాతావరణం మరెక్కడ రాదు..
-డిల్లీ లో ఉన్నా అందరికి అందుబాటులో ఉంటా..
-పిఐబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి



# రక్షణ, ఏరోస్పేస్ రంగంలో లక్ష కోట్లు పెట్టుబడులు సాధించాలి

**ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0(2025-2030) పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**
**వచ్చే ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులు ఈ రంగంలో ఆకర్షించాలని లక్ష్యంగా నూతన పాలసీ**
**క్లస్టర్ల వారీగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు**
**ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యత బెంచ్‌మార్క్, బ్రాండింగ్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 (2025-2030)పై ముఖ్యమంత్రి సమీక్షించారు.

నూతనంగా తీసుకువచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా ప్రయత్నించాలన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషి స్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో

# చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

**డీవీఆర్ సైనిక్ స్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్**
**బాపట్ల జిల్లా ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్**
**చదువుకున్న వారు రాజకీయాల్లోకి వచ్చి దేశానికి సేవ చేయాలని పిలుపు**
**తల్లిదండ్రులను, గురువులను దైవంగా భావించాలని విద్యార్థులకు సూచన**
**దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడిన మంత్రి**
**దగ్గుబాటి కుటుంబం మూడు తరాలుగా విద్యాసేవలు అందించడం అభినందనీయమన్న లోకేశ్**
**నాణ్యమైన విద్యతోనే సమాజంలో మార్పు, పేదరికం నిర్మూలన సాధ్యమని స్పష్టీకరణ**





ప్రజాభూమి ప్రతినిధి,బాపట్ల

బాగా చదువుకున్న యువత రాజకీయాల్లోకి చురుగ్గా ప్రవేశించి దేశానికి సేవ చేయాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు, గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, గురువులు, తల్లిదండ్రులు, సైనికుల పట్ల గౌరవాన్ని నొక్కి చెప్పారు.ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, బాలుర, బాలికల వసతి గృహాలు, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను ఆవిష్కరించారు.



మిగతా 2లో

# మానవత్వం, నైతికత గురించి మీరా మాట్లాడేది?

**చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారంటూ జగన్ ఫైర్**

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:-



పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేప థ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్ర బాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతి ప క్ష నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీ భావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు.

జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుం టాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత,

మిగతా 2లో




# ఓ బడ్డీ కొట్టు...ఓ కారు... ఓ ప్రేమ కథ...

అమ్మవారి పీఠం లో కనపడక పోయే అసలు రంగు..
కారులో షికారు కోసం...కూస్తున్న కారు కూతలు వింటే...
కాసులివ్వలేదని కాకి బంగారం కథ
బైటకి రాబోతుంటే...
ఈ రంగురాళ్ల జీవితానికి ఇంకెన్ని
రోజులో మరి...
ఆ రంగులు..ఈ
చెంగుల వెనుక
ఉన్న చిల్లర
కథలు
ఒక్కొక్కటిగా
బైటికి వస్తే...

ఏలూరు రోడ్ టూ
తక్కెళ్ల పూడి
వయా గుంటూరు
కాకి బంగారం.. కాకి నలుపుతో కబుర్లు...
ఈ ఇద్దరి కబుర్లే కంపు కంపు... అందరిని కంపు కంపు
అంటుంటే...
వీరి కాపురాలే వీధిలో ఉన్నా...అందరిని వీధిన
పడేస్తుంటే...
వీరే గానకోకిలలు..మిగిలిన వారంతా ....?

పైన చెల్లి.. లోన చెలి...అందుకు అందరిని లొల్లి
చేస్తుంటే..
కారు ప్రయాణం కొందరికి కొన్ని రోజులే... ఈ
కాకి ప్రయాణం ఇంకెన్ని రోజులో మరి...
బజారు బడ్డీ కొట్టు బ్రతుకు ఓ నటన...
అందుకే అందరి బ్రతుకులు రోడ్డుకు లాగాలని ఆరాట
పడుతుంటే...
ఆ రవి హస్త మించిన ఈ రవి ప్రకాశిస్తూనే
ఉంటాడట..

పట్టు చీరకు ఇంకెన్ని పాడు పనులు చేస్తారో నని...
వీరు ఇల్లు చూస్తే చస్తారు... అందరి ఇల్లపై
అబద్ధపు కూతలు కూస్తుంటే...
మాంత్రికుడు మామిడి కాయల రహస్యం మొత్తం
బట్టబయలు అయితే...
బజారు బడ్డీ కొట్టు బాగోతం బైటకి వస్తే...
కాకి బంగారం కోసం పెద కాకానిలో పెద్ద హంగామా
చేసినా...
కాకి బంగారం కోసం గావు కేకలు వేస్తుంటే...




2

## మానవత్వం, నైతికత గురించి మీరా మాట్లాడేది?

మొదటిపేజీ తరువాయి

అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు. తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు.జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపిం చారు.

# సంపాదకీయం

## దోలాయమానంగా యూఎస్ లో భారతీయ విద్యార్థుల భవిత



అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఓ పి టి అనేది ఒక ముఖ్యమైన అంశం. ఇది చదువు పూర్తిచేసిన తర్వాత అమెరికాలో కొంతకాలం ఉద్యోగం వెతుక్కోవడానికి, పనిచేయడానికి వీలు కల్పించే అవకాశం. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి, అక్కడ కంపెనీలలో వృత్తిపరమైన అనుభవం పొందడానికి ఉపకరించే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ విషయంలో ప్రస్తుతం అక్కడ డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఓపిటి వస్తుందా రాదా అన్న ఆందోళనలో ఉన్నారు. 2024లో కూడా ఎఫ్ ఎన్ వీసా పైన అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన తర్వాత ఓ పి టి కింద అనేక కంపెనీలలో పనిచేస్తున్నా రు. స్టెమ్ ఓ పి టి ని పొడిగించుకునేందుకు 2024లో 95,384 మంది అనుమతి పొందారు. అమెజాన్, గూగుల్, మైక్రో సాఫ్ట్ వంటి కంపెనీలలో ఓ పి టి అవకాశాన్ని పొంది తమ కెరీర్ ను బిల్డ్ చేసుకుంటున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు." ఇప్పటివరకు ఓపిటి విభాగంలో, స్టెమ్ కోర్సుల లో అత్యధిక భాగం అవకాశం దక్కించుకున్న మన వాళ్లకు, ప్రస్తుతం అమెరికా లోని తాజాపరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. చాలా యూనివర్సిటీలలో తాజాగా సెమిస్టర్ పూర్తిచేసుకుని కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఓపిటి వస్తుందా రాదా అన్నది ఆందోళన కలిగిస్తున్న అంశం. ఇటీవల కాలంలో ఓపిటి పైన ఆంక్షలు, రద్దు ప్రతిపాదనలు వంటి అనేక వార్తలు ప్రస్తుతం ఓపిటి కోసం అప్లై చేసిన విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.అమెరికా ప్రభుత్వం ఓపిటి నిబంధనలను కఠినతరం చేసినా, లేదా రద్దు చేసినా పరిస్థితి దారుణంగా మారుతుందని వారు లబోదిబోమంటున్నారు. ఓపిటిపై ఆధారపడి చదువుతున్న వేలాది మంది భారతీయ విద్యార్థులు ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అవలంబిస్తున్న విధానాలతో ఆందోళనకు అవుతు న్నారు. ఎడ్యుకేషనల్ లోన్స్ తీసుకుని, యూఎస్ వెళ్లి చదువుకున్న వారంతా ఓపిటి వస్తే ఉద్యోగాలు వెతుక్కొని, తమకు వచ్చిన ఉద్యోగాలతో తాము తీసుకున్న ఎడ్యుకేషనల్ లోన్స్ తీర్చాలని భావిస్తారు. కానీ ట్రంప్ సర్కార్ ఆలోచనా ధోరణితో ఎప్పుడు ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియని పరిస్థితిలో ఓ పి టి రాకుంటే ఎడ్యుకేషనల్ లోన్స్ ఎలా తీరుస్తామని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి ఎటువంటి క్లారిటీ లేక దోలాయమాన స్థితిలో అనేక యూనివర్సిటీల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

## ఆంధ్రా అనుభవం జీవితంలో మైలురాయి లాంటిది...

మొదటిపేజీ తరువాయి

రాయలసీమ ప్రాంతంలో పర్యటన కానీ ఉత్తరాంధ్ర పర్యటన ఉభయగోదావరి జిల్లా ల్లో పర్యటన ఇవన్ని కూడా తన జీవి తంలో గొప్ప అనుభూతి ఆప్యాయత మరువలేని విధంగా ఒక పుస్తకం గుర్తుండి పోయే అధ్యాయం లాగా నిలిచి పోతుందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అలాగే ప్రజలకు సంతృప్తి కర మైన సేవలు అందించినపప్పుడే ఉద్యోగంలో ఉన్న ఆనం దం వేరే ఉంటుందని రాజేందర్ చౌదరి అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకుముందు పిఐబీ డైరెక్టర్ రత్నాకర్ ,ఆడిషనల్ డైరెక్టర్ శివారెడ్డి, శర్మ , రమేష్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన్ని పలువురు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఈరోజు పత్రికా సంపాదకులు జెవి సుబ్రహ్మణ్యం, వవార్తప్రభ సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్, అంతిమ తీర్పు సంపాదకులు వల్లూరి ప్రసాద్ కుమార్, ప్రజాభూమి సంపాదకులు రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఓ బడ్డీ కొట్టు...ఓ కారు...ఓ ప్రేమ కథ...

(ప్రజాభూమి ప్రత్యేకం)

అనగనగా ఒక పట్టణము ఉంది.ఆ పట్టణము అన్ని కళలకు నిలయమైనది. దశాబ్దాలుగా మంచి ఉత్సహాన్ని ఉల్లాసాన్ని పంచె కార్యక్రమాలు నిత్యం జరుగుతూ ఉంటే ఎంతో మంది ఔత్సాహికులు కూడా పాల్గొని ఆనందాన్ని పంచుకొంటూ జీవించేవారు.అలాంటి రంగుల ప్రపంచంలో కి ఒక రంగు రాళ్ల వాడు అరేంగేట్రం చేసాడు.వీడి రూపం ఒకటి రూపాలు అనేకం. అసలు రూపం తెలిస్తే వీడిని అడ్రెస్ లేకుండా చేస్తారు అందుకు సంబంధించిన వారు.

ఇలానే ఆ కలకు ఏలాంటి సంబందం లేని కళంకితురాలు అడుగు పెట్టి తన అనన్య సామాన్యమైన ప్రతిభ ఉందని మిడిసి పడుతూ లేనిరూపాన్ని ఉందని చూపించాలని ఆరాటపడుతు ,అసూయ ద్వేసం తో అనునిత్యం అందరి కొంపల్లో జరిగే వాటిని ఆసక్తిగా తెలుసు కుంటూ అవన్ని అడిగిన వారికి అడగని వారికి అదే పనిగా చెబుతూ అబద్ధపు జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటారు. ఇక్కడ ఈ రంగురాళ్ల వాడికి ఊసరవెల్లి లాగా రూపాలు మార్చే అలవాటు బాగా ఉంది. పొట్టకూటి కోసం పగటి వేషగాడు లాగా వేషం అందుకు తగ్గట్టుగా వేషాలు వేస్తూ వెర్రి కూతలు కూస్తూ కాకి బంగారం చూపిస్తూ కావ్ కావ్ మంటూ గావు కేకలు వేస్తూ జీవిస్తూ ఉంటాడు. అయితే ఈ రంగురాల్లోడి రంగులు చూసి మోసపోయిన వారు ఉన్నారు. .ఈ రంగు రాల్లోడికే రంగులు చూపించిన మేధావులు కూడా ఉన్నారు.ఇలా జరుగుతున్న నేపధ్యంలో తానే స్వరాలు పలికిస్తానని తన స్వరాలు వింటే నరాలు కూడా ఉబ్బి పోతాయని ఒకడు ఏ నరాలు ఎక్కడ ఉబి పోతాయో వాడికే తెలియాలి అలాంటి వాడి దగ్గర అన్ని కలలు సాధన చేసింది ఓ.బడ్డీ కొట్టు. బ్రతుకు దేరువు కోసం బడ్డి కొట్టు తప్పేమీ కాక పోయిన ఆ బడ్డి కొట్టు ముసుగులో అందరి బ్రతుకులు ఛిద్రం చేసేలా చేసే బజారు పనులే ఈ బాగోతం బజారున పడేస్తున్నాయి.ప్రారంభంలో బడ్డి బ్రతుకు బాగా ఉందని భ్రమ పడ్డారు అందరూ.

కానీ ఒకడి కోసం ఇద్దరూ పోటీ పడటం తో బోలెడు వ్యవహారాలు బైటికి రావడం జరిగింది.ఓ అజ్ఞాత వాసి అనుకోకుండా అడుగుపెట్టి అతని అనన్య మైన పాండిత్యాన్ని ప్రదర్శించి ఎందరినో ఏదో చేయబోయి ఎక్కడికో వెళ్ళిపోయాడు.ఇక్కడ మొదలైన బడ్డి కొట్టు వ్యవహారం చెల్లి ముసుగులో నుంచి చెలిగా బైట పడకుండా మరో చెలి తో వ్యవహారం చెడి చివరికి ఏ కారు ఏ రంగురాళ్ల గురించి అవహేళన చేసిందో ఆ రంగురాళ్ల కు ఆ కారుకు కేరాఫ్ అడ్రస్ బడ్డి కొట్టే కీలకమైనది.ఇక ఆ కారు ఈ బడ్డి కొట్టు ఒక్కటయ్యారు అందరి గురించి కారుకూతలు కూయడం మొదలు పెట్టారు.అసలు ఎందుకు ఈ కారు కూతలు వస్తున్నాయంటే అసలు ఆ కలకు సంబంధం లేని దండుపాలెం బ్యాచ్ ఒకటి అక్కడ తిష్ట వేసి అందరి జీవితాల్లో తొంగి చూస్తూ అభాశుపాలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. దీనితో రంగురాల్లోడికి రూపాలు మార్చేందుకు చాలా సులువుగా పరిస్థితి ఏర్పడింది.

ఇలా బడ్డి కొట్టు అందరి వివరాలు సేకరించడం రంగు రాల్లోడికి మోయడం వాడు ఏ ఇంటిలో రంగు రుచి చిక్కదనం ఉందొ లేదో తెలుసుకోవడం పరిపాటిగా మారింది.అలా తెలుసు కుని లేని రూపాయి ఉన్నట్లు చూపిస్తూ వాడొక అపర బ్రహ్మ లాగా అవతారం చూపిస్తూ అందరి కొంపల్లో నిప్పులు పోయడం అలవాటుగా పెట్టుకుని అందుకు ఆ బడ్డి కొట్టు ను ప్రధాన కేంద్రం గా చేసుకోవడం జరిగింది. ఈ బడ్డి కొట్టు కారు నున్న జంగారెడ్డిగూడెం గుంటూరు ఇలా షికార్లు చేస్తూ ఆ షికార్లు బైటికి రాకుండా పుకార్లు పుట్టిస్తూ ఉండగా ఈ రంగురాల్లోడి జీవితంలో ఒక వింత సంఘటన చోటుచేసుకుంది.కాకిబంగారం చూపించి అసలు బంగారం లాగా బిల్డప్ ఇవ్వగా అది కాస్తా కాకిబంగారం అని పేదకాకాని లో బట్టబయలైంది. అసలు ఆ కాకిబంగారం పెదకాకాని కి చేరిందంటే ఈ రంగురాళ్ల వెనుక ఉన్న కోట్లన్ని వేసుకునేవే తప్ప కాగితాలు కాదు.అలా వీడి బ్రతుకు రోడ్డున పడే స్థాయిలో ఓ చోట కాకిబంగారం తాకట్టు పెట్టాడు.ఆ కొట్టువాడు ఈ బడ్డి కొట్టు దానికంటే బలే కిలాడీ గాడు.

ఈ కాకిబంగారం కాకిలా ఎత్తుకెళ్ళి ఎక్కడో దాక్కున్నాడు.దీంతో గిల గిల కొట్టుకుంటూ రంగు రాల్లోడు ఒకచోటికి చేరుకుని జరిగిన కథ బైట పెట్టాడు. సరే పాపం అని సహాయం చేయబోతే వీడి నీచ బుద్ది బైట పెట్టి తప్పుడు కూతలు ఎక్కడ కూయకూడదో అక్కడే కూశాడు అవి ఎక్కడికి చేరాలో అక్కడికి చేరాయి.దీంతో అన్ని ఆరా తీయగా రంగురాళ్ల జీవితం మొత్తం బట్టబయలైంది. అసలు మామిడి తోట వెనుక ఉన్న ఇంటి కథేమిటీ,ఆ ఇంటిలో మామిడి కాయలు మాటున ఈ రంగురాల్లోడు చేసేదేమిటి,దేనికోసం పట్టుచీరలిచ్చి బడ్డి కొట్టును అలంకరించాడు...ఆ బడ్డి కొట్టే ఈ రంగురాల్లోడికో ఎందుకు దిక్కయ్యింది...ఈ రెండు ఇల్లు ఎంతో మురికిగా ఉంటే అందరిపై మురికి ముష్ఠి కూతలు ఎందుకు కూస్తున్నారు అన్న లోగుట్టు పెరుమాళ్ల కెరుక రీతిన అన్ని ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతున్నాయి.ఇంకా బోలెడు విషయాలు వచ్చే సంచికలో చదవండి..

## చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

మొదటిపేజీ తరువాయి

గురువులు దైవసమానులు, తల్లుల త్యాగాలు మరువలేనివి

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ, "గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః అంటారు. మన జీవితంలో పుట్టినప్పటి నుంచి చివరి వరకు గురువులు కీలక పాత్ర పోషిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివాను. ఆనాటి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్ రాజ్ రెడ్డి గారు వంటి ఎంతో మంది గురువులు ఇప్పటికీ నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి" అని తెలిపారు. తల్లుల గొప్పతనాన్ని వివరిస్తూ, "మనల్ని షరతు లు లేకుండా ప్రేమించేది అమ్మ మాత్రమే. సుందర్ పిచాయ్ తల్లి ఆయన కోసం ఎన్నో త్యాగాలు చేశారని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు చెప్పారు. అది విని నేను ఆశ్చర్యపోయాను. తల్లుల త్యాగాల వల్లే మనం చదువుకోగలుగుతున్నాం, ఈ స్థాయికి చేరుకుంటు న్నాం. అందుకే ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకోవాలి" అని విద్యార్థులకు హితవు పలికారు.

విద్యతోనే పేదరికం దూరం – దగ్గుబాటి కుటుంబ సేవలు ప్రశంసనీయం

మారుమూల ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడంపై లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. "పేదరికం నుంచి బయటపడాలంటే అద్భుతమైన విద్యను అందించాలి. విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుంది. ఈ విషయాన్ని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి తండ్రి, దూరదృష్టి కలిగిన దగ్గుబాటి చెంచురామయ్య గారు 1980లలోనే గ్రహించి ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు" అని కొనియాడారు. "ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, వారి పిల్లలు హితేష్, నివేదిత అద్భుతమైన విద్యాసంస్థలు నెలకొల్పారు. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం పనిచేయడం, ఈ ఏడాది సైనిక్ స్కూల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది" అని అభినందిం చారు. "పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేయాలనే దృక్పథంతో ఈ సైనిక్ స్కూల్‌ను నెలకొల్పారు. గతంలో ఎంపీ గా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించారు. ఇప్పుడు మూడో తరం ప్రతిని ధిగా హితేష్ కూడా తాత, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ, పేద విద్యా ర్థుల కు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుండటం ఆనందదాయకం. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని మంత్రి హామీ ఇచ్చారు.

సైనికుల త్యాగాలు మరువలేనివి

సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ, "పహల్గాం ఉగ్రదాడి ఘటనను ప్రధాని మోదీ ధీటుగా ఎదుర్కొని శత్రువులకు గుణపాఠం చెప్పారు. మన సైనికులు మన కోసం నిలబడుతున్నారు. జవాన్ మురళీనాయక్ వంటి వీరులు దేశం కోసం ప్రాణాలర్పించారు. ఆయన తల్లిదండ్రులను నేను పరామర్శించాను. తల్లిదండ్రులు వద్దన్నా దేశసేవకే అంకితమయ్యారు. సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉన్నాం. అలాంటి గొప్ప సైనికులను అందించడానికే ఈ సైనిక్ స్కూల్. మన ప్రాంత సైనికులు తిరిగి వచ్చినప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాలి, వారికి గౌరవంగా సెల్యూట్ చేయాలి," అని లోకేశ్ ఉద్ఘాటించారు.

నేను రెండు సవాళ్లు స్వీకరించాను

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలు చేసుకోవద్దు. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. కష్టమైన మార్గాన్నే ఎంచుకోవాలి. నేను రెండు సవాళ్లు స్వీకరించాను. మొదటిది... 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిలో పోటీచేసి తొలిసారి ఓడినా, రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజారిటీతో గెలిచాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు, అయినా గెలుపే లక్ష్యంగా పనిచేశా. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు" అన్నారు. విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించడం రెండో సవాల్ అని వెల్లడించారు. ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశం మొత్తం చూసేలా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. విశాఖలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ రికార్డ్ సాధించామని గుర్తుచేశారు.యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, అనేక పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు.

"బాగా చదువుకుని, జీవితంలో స్థిరపడి, దేశంలో మార్పు తీసుకురావడానికి, సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి" అని యువతకు పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ దూడీ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ, ఏరోస్పేస్ రంగంలో లక్ష కోట్లు పెట్టుబడులు సాధించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతో పాటు... వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించి భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని... ఈ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీ దోహదపడాలని సీఎం అన్నారు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా బెంచ్‌మార్క్ :మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. 'ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాలి. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలి. అలాగే విలువ జోడింపు జరగాలి. మార్కెటింగ్-బ్రాండింగ్ ముఖ్యం. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాంతాలవారీగా డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు :విశాఖపట్నం-శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్.... జగ్గయ్యపేట-దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు.... కర్నూలు-ఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ... లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్.... పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థలుజాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27 లక్షల కోట్లు ఉండగా, ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయి. 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్ రంగం నుంచి వస్తున్నాయి. మిగిలిన 7 శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్‌లో 23 సంస్థలు, రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించింది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్య-పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించండి

### ఉచితంగా వైద్య పరీక్షలు చేయించండి డీఆర్‌వో భవానీ శంకర్‌కు జర్నలిస్టుల వినతి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల అధ్వర్యంలో డీఆర్‌వో భవానీ శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్‌వోను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.నారాయణ్‌లు కలుసుకొని ఇప్పటికే ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలు అక్కడ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్‌లో ఫీజు రాయితీపై ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే వినతిపత్రంతో పాటు ఆయా జిల్లాలు జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను డీఆర్‌వోకి అందజేశారు. అక్కడి మాదిరిగానే విశాఖ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం రాయితీ కల్పించాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కొన్ని స్కూల్స్ ఫీజు రాయితీ నిరాకరిస్తున్నాయని వీరు తెలియజేశారు. జర్నలిస్టుల వినతిపై డీఆర్‌వో సానుకూలంగా స్పందించారు. అక్కడే ఉన్న డీఈవో ప్రేమ కుమార్‌ను పిలిచి ఆయా ఉత్తర్వులు పరిశీలించి తక్షణమే జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపాలని ఆదేశించారు. వీలైనంత త్వరలో ఇందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్టులకు గతేడాది మాదిరిగానే ఉచితంగా వైద్య పరీక్షలు చేయించాలని కోరగా, ఈ విషయం కలెక్టర్ దృష్టిలో ఉందని, తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జీ. శ్రీనివాసరావు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు, కింతాడ మదన్,ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు బండారు శివప్రసాద్,త్రినాధరావు, రాజశేఖర్,పిల్లా నగేష్ బాబు, పి.కామన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి





జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల కీలక సమావేశంలో జూలై మాసంలో జరగబోయే జాతీయ కార్యవర్గం తేదీ విధి విధానాలు ఏర్పాట్లు చర్చ జరిగినది.కార్యక్రమం ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు ,అన్నా రామచంద్ర యాదవ్, రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలాడి అప్పలరాజు,చంద్రమౌళి,13 జిల్లా రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు పెద్ద ఎత్తున సమావేశం హాజరు కావడం జరిగింది..ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులుగా నమ్మి అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేదుల ప్రసాద్ యాదవ్ నియమితులయ్యారు.. రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు మాట్లాడుతూ బీసీలు చట్టసభల్లో రిజర్వేషన్లపై పోరాటం చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 383 వినతులు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




కలెక్టరేట్లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వివిధ సమస్యలపై ప్రజల నుంచి 383 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 115 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 28, జీవీఎంసీకు సంబంధించి 94 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 146 వినతులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, డిప్యూటీ కలెక్టర్లు శేషశైలజ, మధుసూధన్ రావు, చీఫ్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు 1100 కాల్ సెంటర్కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏమైనా సందేహాలు ఉంటే అడగవచ్చని, కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చని డీఆర్వో తెలిపారు. పీజీఆర్ఎస్ లో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సేక్రేడ్ హార్ట్స్ స్కూల్, జూబ్లీ మిషన్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా 15 లక్షల విలువైన కంప్యూటర్ పరికరాలు, బోధన సౌకర్యాల కల్పనఈరోజు జ్ఞానపురంలో సేక్రేడ్ హార్ట్స్ స్కూల్ మరియు జూబ్లీ మిషన్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. వేదంతా ఫౌండేషన్ వారు వీజీ సిబి పోర్ట్ వారి సహకారంతో ప్రాజెక్టు శిక్ష లో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం అని తద్వారా ఉన్నత విద్యలో నైపుణ్యాన్ని సంపాదించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో 10 లక్షలు విలువైన లాప్ టాప్ లతో పాటు 5 లక్షల రూపాయలతో నైపుణ్యం గల టీచర్స్ ను అందజేసిన వేదంతా కంపెనీ వారికి ఈ సందర్భంగా స్థానిక యాజమాన్యంతో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు వేదాంత సి ఈ ఓ సతీష్ , కూటమి నేతలు, స్కూల్ సిబ్బందిస్థానిక టిడిపి, జనసేన, బిజెపి అధ్యక్షులు ఆంథోనీ శేఖర్ , మధు బాబు , సంజీవరావు కూటమి శ్రేణులు ఉమా మహేష్ , జీకే , జగదీష్ , సతీష్ సునీత , శామ్యూల్ మరియు వేదాంత సి ఈ వో సతీష్ , సి ఎస్ ఆర్ – వి జి సి బి లక్ష్మీ పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్

### ఆధ్వర్యంలో యువత పోరుకు బయలుదేరిన పార్టీ శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం చేపట్టనున్న యువత పోరు నిరసన ర్యాలీకి రాష్ట్ర వైసిపి యువజన కార్యదర్శి,నగర పంచాయతీ కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కాకినాడ తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చిందని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేపడతామని తెలిపి ఏడాది పాలన పూర్తయినా సరే హామీలు అమలు చేయకపోవడంపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాకినాడలో కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టనున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జువ్విన వీర్రాజు,జువ్విన వీర్రాఘవమ్మ,శిడగం రాజేశ్వరరావు,ఈపి రాము,ఎద్దు నవీన్,పతివాడ జగదీశ్వరరావు,శెశెట్టి శ్రీను,లోగీసు శేఖర్,మామిడాల బాబ్జి,బాదం సురేష్,భీశెట్టి రాజా,దత్తి రాజా,జువ్విన శివ,గోనుపూడి కొండబాబు,కసిరెడ్డి రామకృష్ణ,పోతల ముత్యాల రాజు,అల్లం ఆదినారాయణ, పట్టా సుబ్బారావు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,అభిమానులు,నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో వరి కి నీటి కొరత లేదు - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లాలో సార్వా సీజన్ లో వరి ప్రధానమైన పంట , సుమారు 74000 హెక్టర్ల లో వరి సాగు చేసే అవకాశముందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ఇప్పటి వరకు త్వరిత గతిన నారుమళ్ల పోయుట జరుగు చున్నదన్నారు. 3800 హెక్టార్ల నారు మళ్ళు అవకాశముండగా
2000 హెక్టర్లలో నారుమళ్లు వేయుట జరిగినదన్నారు. అదేవిధంగా 7 మండలాలు తప్ప, మిగతా అన్ని మండలలో వరి నాట్లు జరుగుచున్నట్లు తెలిపారు . ఇప్పటివరకు 305 హెక్టార్ల విస్తీర్ణంలో వరినాట్లు , ముఖ్యముగా చాగల్లు , గోకవరం, సీతానగరం దేవరపల్ల కొవ్వూరు నిడదవోలు రాజమండ్రి రాజానగరం అనపర్తి బిక్కవోలు మండలాల్లో ముమ్మరంగా జరుగుతున్నవన్నారు. జిల్లాలో ఎటువంటి నీటికొరత లేదనీ, ఈ సీజన్లో జూన్ ఒకటవ తారీఖున నీటివిడుదల చేయుట జరిగినదనీ పేర్కొన్నారు. అంతే కాకుండా జిల్లాలో సుమారు 45,000 వ్యవసాయ విద్యుత్ బోర్లు కూడా ఉన్నందున, నారుమళ్లకు గానీ , నాట్లకు గాని ఎటువంటి నీటికొరత లేదనీ తెలియ చేశారు

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో ధర్మవరం డివిజన్ లో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు పునాది

**వ్యవసాయ రంగ అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక చొరవ**

**మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో కొత్తగా ఏర్పడనున్న కృషి విజ్ఞాన కేంద్రం**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణ, సహకారంతో ధర్మవరం డివిజన్లో ఒక కొత్త అభివృద్ధి కార్యక్రమం పునాదులు వేసుకుంది. వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందుబాటులోకి తెచ్చేందుకు సత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి మండలం, అప్రచెరువు (గ్రామంలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం) స్థాపనకు దిశా నిర్దేశం జరిగింది.ఈ నేపథ్యంలో,మంత్రి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి, డాక్టర్ వై.ఎస్.ఆర్ తోటగతి విశ్వవిద్యాలయం ద్వారా నిపుణుల కమిటీని నియమించింది.ఈ కమిటీ స్థల పరిశీలన,మన్నెం ఆరోగ్యం, నీటి వనరులు, రహదారి సౌలభ్యం వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికను జూలై 1, 2025 లోగా సమర్పించనుంది. ఈ కమిటీకి డా. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) ఛైర్మన్‌గా, డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్ మరియు డా. ఎం. బాలకృష్ణ సభ్యులుగా ఉన్నారు. వారు త్వరలోనే గ్రామాన్ని సందర్శించి అవసరమైన అన్ని అంశాలపై అధ్యయనం చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి నా ప్రథమ లక్ష్యం. కేవలం ఆరోగ్యరంగమే కాదు %-% వ్యవసాయ రంగాన్ని కూడా శక్తివంతం చేయాలనే దృక్పథంతో కృషి చేస్తున్నాం. కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు శాస్త్రీయ మార్గదర్శకాలతో పాటు ప్రత్యక్ష సహకారాన్ని అందించనుంది. ఇది ధర్మవరం నియోజకవర్గంలో వ్యవసాయరంగానికి మేలు కలిగించే గొప్ప ముందడుగు. ఈ కేంద్రం ద్వారా గ్రామీణ రైతులకు శిక్షణ కార్యక్రమాలు, పంటల మార్గదర్శకాలు, మన్నెం పరీక్షలు, కొత్త విత్తనాల ప్రదర్శనలు, సాగు సాంకేతికతలపై సూచనలు వంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మహత్తర ప్రయత్నం ధర్మవరం ప్రాంతంలో వ్యవసాయరంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని, స్థానిక రైతాంగం దీనివల్ల నేరుగా లాభపడతుందని విశ్వాసం వ్యక్తమవుతోంది.

## డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా ధర్మవరంలో ఘన నివాళులు

**జాతీయ ఐక్యతకు శ్రమించిన నేతకు ధర్మవరం బీజేపీ ఘన నివాళి**

**డాక్టర్ ముఖర్జీ త్యాగాలు యువతకు మార్గదర్శకం**

**దేశభక్తికి ప్రతిరూపం డాక్టర్ ముఖర్జీ -హరీష్ బాబు**

**స్ఫూర్తిదాయకుడు డాక్టర్ ముఖర్జీ - బీజేపీ నేత సందిరెడ్డి శ్రీనివాసులు**

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, భారతరత్న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని మంత్రి కార్యాలయంలో బీజేపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,పాల్గొని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు.ఈ సందర్భంగా సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ,దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప త్యాగవీరుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రత్యేకంగా కాశ్మీర్ సమస్యపై దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టే దిశగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. బీజేపీ కార్యకర్తలు, యువత ఆయన సిద్ధాంతాలను అనుసరించి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి, అని అన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, ముఖర్జీ రాజకీయంలో సేవా దృక్పథాన్ని ప్రతిష్టాపించిన మహానుభావుడు. ఈ రోజు ఆయన స్మృతి వేళ, మనకు ఆయన ఆశయాలు జ్ఞాపకం చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కేంద్రం ద్వారా వచ్చిన ఆరోగ్య, అభివృద్ధి పథకాలు ఆయనే చూపిన మార్గంలో నడుస్తున్నాయన్నది గర్వకారణం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ, అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, సాకే ఓబులేష్, శ్యామ్ రావు, డోలా రాజారెడ్డి, జింక రామాంజనేయులు, నబి రసూల్, పోతుకుంట రాజు, శారదా, మహాలక్ష్మి, నాగరత్నమ్మ, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో ప్రత్తిపాడు నియోజకవర్గం సీఎం సమీక్షలో పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర రాజధాని అమరావతి లో సచివాలయం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది సుపరిపాలన బితొలి అడుగు పేరిట స్వర్ణాంధ్ర విజన్ -2047 సాధనలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది..ఏడాది సుపరిపాలన బి తొలి అడుగు పేరిట నిర్వహించిన ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 15శాతం గ్రోత్ టార్గెట్ లక్ష్యంగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది..నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ పై నియోజకవర్గాల శాసనసభ్యులు, మరియు సి వి ఏ పి టీమ్ ప్రత్యేక అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరవడం జరిగింది... అందులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సత్య ప్రభ నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీవీ ఏపీ టీం సభ్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు... సి వి ఏ పి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం చేయచేయబోయే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేశారు... ఈ సదస్సు వేదికగా
నియోజకవర్గ అభివృద్ధి కోసం 2025 -26 నాటికి 19వందల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ తోటలు అభివృద్ధి చేయాలని, తద్వారా 35వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించాలని ప్రణాళిక సిద్ధం చేశారు.. ప్రతిపాడు నియోజకవర్గంను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశారు.. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం, ఆంధ్ర అరుణాచలం, ఆంధ్ర శబరిమలై, ఏలేరు జలాశయం, ఎర్రవరంలో ఇటీవల కనుగొన్న గౌతమ బుద్ధుని ఆనవాళ్లు, దారపల్లి, తోటపల్లి, వేలంగి, ఎరకము పాలెం వాటర్ ఫాల్స్ ను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లుగా ఈ కమిటీ తెలిపింది. ఏలేరు రిజర్వాయర్ లో బనానా బోట్స్, రోప్ వే, వంటివి అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయొచ్చని ఈ కమిటీ సభ్యులు వివరించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సన్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మేనన్, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, రాష్ట్ర తూర్పు సంఘం సభ్యులు మూది నారాయణస్వామి, పాల్గొన్నారు.

## దారిదోపిడి కేసులో ఇరువురికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా

### ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ కేసులో, ఫిర్యాది అయిన మిశ్రా గణేశ్ రాజమండ్రికి చెందిన తన వ్యాపారంలో భాగంగా రాజమండ్రి నుండి ఎర్రవరం గ్రామంలో గల స్క్రాప్ షాప్ కి ఆటోలో వచ్చుచుండగా, ఏర్రవరం గ్రామం, ఎన్ హెచ్ 16 రోడ్ వద్దకు వచ్చుసరికి, ఈ కేసులో ముద్దాయి అయిన రేగుల వినోధ్ అలియాస్ గింజ అలియాస్ పృధ్వి,చిన్న వయస్సు( 24) రాజమండ్రి,గుజ్జల రామకృష్ణ అలియాస్ ఆర్కె 20 శ్రీరంగనగర్, రాజమండ్రి అనువారు ఫిర్యాది మిశ్రా గణేశ్ యొక్క ఆటోను అడ్డగించి అతని వద్ద నుండి %=o%.30,000 రూపాయలు దారి దోపిడి చేయగా అప్పటి ఏలేశ్వరం ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ కేసు నమోదు చేయగా,అప్పటి ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కిశోర్ బాబు ఈ కేసులో దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి, అనంతరం పూర్తి సాక్ష్యాధారాలతో నాయస్థానం నందు ఛార్జ్ షీట్ 2022 సంవత్సరం సెప్టెంబర్ 15వ తేదీన కేసు దాఖలు చేయడం జరిగింది. ఈ కేసు విచారణ ప్రత్తిపాడు ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ప్రారంభమై మొత్తం 20 మంది సాక్ష్యుల విచారణ చేయడం జరిగింది. ఈ విచారణకు న్యాయస్థానం నందు ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పున్నం రవీంద్ర ప్రాసెక్యూషన్ తరపు తన బలమైన వాదనలను వినిపించి సాక్ష్యులను, దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలను సమయానుకూలంగా కోర్టు వారి ఎదుట ప్రవేశపెట్టడం జరిగిందన్నారు . ప్రత్తిపాడు ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, న్యాయమూర్తి లంక గోపీనాథ్ ఈ కేసులో ముద్దాయి రేగుల వినోధ్ అలియాస్ గింజ అలియాస్ పృధ్వి, వయస్సు(24) గుజ్జల రామకృష్ణ అలియాస్ ఆర్కె (20 )శ్రీరంగనగర్, రాజమండ్రి అనువారికి రెండు సంవత్సరములు సాదారణ జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానాను విధించడం జరిగింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ప్రత్తిపాడు సర్కిల్ సిఐ బి.సూర్య అప్పరావు పర్యవేక్షణలో ఎస్ఐ ఎన్.రామలింగేశ్వర రావు సూచనల ప్రకారం కోర్ట్ కానిస్టేబుల్ పి . వెంకట రమణ కోర్టు నందు సాక్షులను ప్రవేశ పెట్టడం జరిగింది ఈ కేసులో ఏపీపీ పున్నం రవీంద్ర ప్రాసిక్యూషన్ తరుపున వాదించడం జరిగిందని తెలిపారు.ఈ కేసును అప్పటి ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి, సిఐ కిశోరేబాబు దర్యాప్తు చేయడం జరిగిందన్నారు ఈ మేరకు ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర రావు సోమవారం తెలిపారు

## మీ కోసం కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యి

### అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత.**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



మీ కోసం కార్యక్రమంలో డివి జన్ స్థాయి అధికారులు తప్ప నిసరిగా హాజరయ్యి అర్జీదా రుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా రాణి సుస్మిత మాట్లాడుతూ 10 మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలు వ చ్చాయని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభు త్వ శాఖలకు సంబంధించి జిల్లా అధికారి, డివిజన్ అధి కారులతో సమావేశం నిర్వ హించి అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. మీ కోసంలో వచ్చి న ప్రతి అర్జీని పరిశీలించి, వా రు సంతృప్తి చెందేలా చర్య లు తీసుకుంటామని తెలిపారు.

**మీకోసంలో వచ్చిన అర్జీలు.**

కొవ్వూరు మండలం వాడ పల్లి గ్రామానికి చెందిన కరటూ రి దేవానంద్, చెరువుల నుండి నీరు రోడ్డుపైకి వస్తోందని తూ రలు ఏర్పాటు చేసి, రోడ్డుపైకి రాకుండా సమస్యను పరిష్క రించాలని అర్జీ సమర్పించా రు.కొవ్వూరు మండలం అచ్చా యమ్మ కాలనీ కి చెందిన పి రామలక్ష్మి, మూడు చక్రాల వాహనం మంజూరు చేయా లని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నా రు.

ప్రజాభూమి



# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం లోఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ లో జూనియర్ బాల బాలికల రగ్బి ఎంపికలు నిర్వహిం చారు ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నల మూలల నుండి 100 మంది జూనియర్స్ బాలబాలికల పాల్గొన్నారు ఇందులో 12 మంది బాలురు 12 మంది బాలికలు ఎంపికయ్యారు వీరు ఈ నెల 28 29 తేదీల్లో కర్నూలు జిల్లా కర్నూలు నగరంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి రబ్బి పోటీలలో మన జిల్లా నుండి పాల్గొంటారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ వియ్యపు రమణ రాజు సభ్యులు ఎమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్ సోము గోవిందరాజు ఈ ఎంపికలను ప్రారంభించారు ఈ పోటీలకు న్యాయ నిర్ణయాలుగా సతీష్ పిడి శేషు కుమారి కే నాగలింగేశ్వరరావు సురేష్ కే చిన్నబ్బాయి పవన్ వ్యవహరించారు రగ్బి క్రీడాకారులు ఎంపికైన సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం జిల్లా రగ్బి అసోసియేషన్ అధ్యక్షులు దొరబాబు క్రీడాకారులు అభినందించారు అని కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు.

# లక్ష్మీ నారాయణ దత్త స్వామికీ గురుపూజ గురు సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను పాత గయ క్షేత్రంలో రాయలసీమకు చెందిన సుమారు 15 మంది దత్త భక్తులు పిఠాపురం విచ్చేసిశ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకుని పిఠాపురం దత్తాత్రేయ ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త స్వామి వారిని గురు సత్కారము చేశారు పిఠాపురం పాత గేయ క్షేత్రం కోసం తమకు తెలియజేసి నందుకు దత్త ఉపాసకు లక్ష్మీనారాయణ దత్త స్వామి కి గురు పూజ చేసి గురు సత్కారము చేశారు. రాయలసీమ దత్త భక్తులు

# గున్నబత్తుల రాజబాబు కుటుంబాన్ని పరామర్శించిన చిలుకూరు రామకుమార్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు గున్నాబతుల రాజబాబు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకినాడ జిల్లా పూర్వ బీజేపీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బీజేపీ పార్టీ కౌన్సిల్ సభ్యులు కర్రి ధర్మరాజు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వెలుగుల హరే రామ్ మరియు భారతీయ జనతా పార్టీ ప్రత్తిపాడు మండల వైస్ ప్రెసిడెంట్ మదినె బాబ్జీ , ప్రత్తిపాడు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు రామకూర్తి సూర్యనారాయణ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని గున్నబత్తుల రాజబాబు కుటుంబాన్ని పరామర్శించి యున్నారు.



# చెట్టుమీద నుంచి జారిపడి బాలుడి మృతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ప్రమాదవ శాస్తు చింత చెట్టు మీద నుండి కొమ్మ విరిగి జారి పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని విరపాపనకుంట గ్రామానికి చెందిన రవ్వా సత్యనారాయణ రెండోవ కుమారుడు రాంబాబు (11) ఆదివారం మధ్యాహ్నం 2గంటల 30నిమిషాలకు తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండగా, ఇంటి ముందు ఉన్న చింత చెట్టు మీద నుండి కొమ్మ విరిగి జారి పడటం జరిగింది. దీంతో కుటుబ సభ్యులు చింతూరు హాస్పిటల్ తీసుకుని వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సోమవారం విఆర్ పురం పోలీస్ స్టేషన్ నందు మృతుని తండ్రి అయిన రవ్వ సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చింతూరు ఏరియా హాస్పిటల్ నందు పోస్టుమార్టం నిర్వహించి, బోడిని బంధువులకు అప్పగించి నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# జగ్గంపేటలో ఘనంగా ఒలింపిక్ రన్ నిర్వహణ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్

ప్రజా భూమి జగ్గంపేట



ఒలింపిక్ అసోసియేషన్ కాకినాడ వారి సౌజన్యంతో ఒలింపిక్ రన్ - 2025 జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు ఒలింపిక్ గేమ్స్ జూన్ 23 1894 సంవత్సరంలో ఏథెన్స్ లో ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని జగ్గంపేట పట్టణం లోని హై స్కూల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వరకు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులచే ఒలింపిక్డే ర్యాలీ జూడో జిమ్మ అండ్ కరాటి మాస్టర్ టీవీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించి క్రీడాజ్యోతి పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ వై ఆర్ కె మాట్లాడుతూ క్రీడాకారులు రాణించి జాతీ య స్థాయిలో ఎదగాలన్నారు. ఒలింపిక్ క్రీడల ద్వారా దేశానికి గౌరవం, శాంతి, ఐక్యత ప్రోత్సహించడం వంటివి ఏర్పడుతాయన్నారు. క్రీడాకారులుగా రాణిస్తే ప్రభుత్వం వారిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు, డ్రిల్ మాస్టర్ నాగమణి, టి లక్ష్మణరావు, కే సాయికృష్ణ, వై దేవి కృష్ణ, ఎం వెంకటేష్, జయంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు చారిత్రాత్మకం .

## ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేసాం.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం .




కూటమి ఏడాది పాలన ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇదే స్ఫూర్తితో ప్రజా రంజక పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఏడాది పాలనపై అమరావతిలో ఏర్పాటుచేసిన తొలి అడుగు సదస్సులో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి ఎంపీ పురంధరేశ్వరి, మంత్రి లోకేష్. హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు. ఈ సదస్సుకు హాజరైన వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు. ఏడాది సంక్షేమంపై సమీక్ష, అభివృద్ధిపై అవలోకనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరగనుందని అన్నారు. మొదటి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరించి రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ కార్యక్రమం జరగనుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై "సుపరిపాలనలో తొలి అడుగు" సమావేశం భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కొత్తకొండ బాబు

ప్రజా భూమి జగ్గంపేట



కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతిలో గల సచివాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు తోపాటు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతదందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టాలని... అభివృద్ధిలో పరుగులు తీయించాలని.. సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన పండగల సాగిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

## నిరుద్యోగ భృతి 3000, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతకి నెలకు 1500 ఎక్కడ.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి 3000 ప్రతి యువతకి నెలకు 1500 ఇస్తానని ఏడాది గడిచిన దాని ఊసే లేదని కూనవరం మండల వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పాపారావు, యూత్ లీడర్ బత్తుల వెంకటేష్ అన్నారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూనవరం మండల వైఎస్ఆర్సిపి యువజన విభాగం యూత్ ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ఏపీవోకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ పాపారావు యూత్ లీడర్ బత్తుల వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికలు ముందు యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువతను విస్మరించిందని అన్నారు. యువతకు ఫీజు రీయింబర్స్మెంట్ తల్లికి వందనం విషయంలో తల్లులందరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తానని చెప్పి మోసం చేశారని, కరెంటు బిల్లు షాక్ తో మొత్తం తల్లికి వందనం ఎగనామం పెట్టారని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నీకు 15000 నీకు 15000 నీకు 15000 ఎక్కడా అని, ఫ్రీ బస్సు రైతు భరోసా 50 ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ ఇస్తానని మోసం చేశారని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనవరం వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియా దాసు, వైసిపి మండల కన్వీనర్ ఆలూరి కోటయ్య, ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచులు కారం పార్వతి, సున్నం అభిరామ్, కట్టం లక్ష్మి, మాజీ డైరెక్టర్లు దీకొండ గంగాధర్, అరవ వెంకట రామారావు, పునుగుపాటి భరతమూర్తి, చిలకం లక్ష్మణరావు, మంద వెంకన్న, చామంతుల వెంకన్న, చెవుడు బోయిన మధు, నోముల సత్యనారాయణ, సత్తిపండు, ఎస్కే మున్నాఫ్, కట్టబోయిన వెంకన్న, శివరాం, చెవుడు బోయిన శంకర్, మంద నరసింహారావు, బేతి ముత్తయ్య, వాసం శ్రీను, మునిగేల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

## ఈ వారం దాత స్వర్గీయ బండారు వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త బండారు చిన్నయ్య

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈవారం ఆర్థిక సహాయం అందించిన దాత జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ బండారు వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త మర్రిపాక గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు చిన్నయ్య ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేదవాడి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే ఆ తర్వాత వచ్చిన వైసీపీ అన్నా క్యాంటీన్ రద్దుచేసిందని జగ్గంపేట నియోజకవర్గం లో గత మూడున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారని అప్పటినుండి దాతల స హ కా రం తో కొనసాగుతుందని అన్నారు. ఈ వారం అన్నా క్యాంటీన్ ను బండారు చెన్నయ్య ఆర్థిక సాయంతో ఏర్పాటు చేయడం జరిగిందని తె లి య ం జే శా ర ు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, కాపవరపు ప్రకాశరావు, గద్దె మారుతి, పైల శివరామకృష్ణ,రెడ్డి ఆంజనేయులు, కాపవరపు సత్యనారాయణ, వాసిరెడ్డి ముత్యాలరావు, బండారు అప్పలనాయుడు, కొసన అమ్మిరాజు, కలిగట్ల బాబురావు, వేగేశ్న ప్రసాద్ రాజు, అడ్డాల అప్పలరాజు, పి లా మహేష్, మానేపల్లి సాయి, ఎండి కాజా తుమ్మల కిషోర్, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి గంగ, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు విస్తృతం చేయాలి: డా చప్పిడి

## స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.

ప్రజాభూమి, రామచంద్రపురం.






కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవము క్లబ్ అధ్యక్షులు, ఎస్.ఎల్.సి.సి మెంబెర్ అలై మద్దా వికాష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై. డా. చప్పిడి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు, విశిష్ట అతిథిలుగా కాకినాడ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మాసుమేను గంగయ్య, సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2025 26 సంవత్సరానికి గాను స్వాతి హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ గా అలై మద్దా వికాష్, కార్యదర్శి గా అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి గా అలై కొత్త మెహెర్ శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా కొనతాల నాగ బాల వరకుమార్, జాయింట్ సెక్రటరీ గా అలై సి. హెచ్ గణేష్, పి ఆర్ ఓ గా దాసరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పూర్వపు గవర్నర్ అలై కొవ్వూరి మునిరెడ్డి నూతన కార్యవర్గ విధి విధానాలను తెలియజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ యొక్క ప్రాముఖ్యతను సభ్యులకు తెలియజేసి క్లబ్ సేవలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ గత సంవత్సరం 15 లక్షల రూపాయల విలువైన మెడికల్ క్యాంపులను నిర్వహించిందని అలాగే ఈ సంవత్సరం కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ ను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. విశిష్ట అతిథి మాసుమేను గంగయ్య మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగిందని సమావేశం చూసిన తర్వాత అలయన్స్ ఫ్యామిలీలో చేరడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు .అలాగే ఈ సంవత్సరం తన వంతుగా ప్రజలకు క్లబ్ ద్వారా సేవలందిస్తానని తెలియజేశారు. వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో 106 సేవలకు అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు రావడం జరిగిందని ఈ అవార్డు రావడానికి స్వాతి హెల్పింగ్ హాండ్స్ చేసిన సేవలు కూడా సహాయ పడ్డాయని ఈ సంవత్సరం స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేస్తూ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డును మన జిల్లాకు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ పేరును మరింత ఉన్నత స్థాయిలో నిలబెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ అలై పెంకే శివకుమార్, డీసిటీ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, డిసి అలై కాకరపల్లి శ్రీనివాస్, జెడ్ సీలు అలై బాలా త్రిపుర సుందరి, అలై దొడ్డి వీరేంద్ర, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ అలై దుర్గా సుభద్ర, గార్ అలై కె లక్ష్మీ నాగేంద్ర, సౌత్ మల్టిపుల్ కోఆర్డినేటర్ అలై కే సతీష్,అలై డా. సన్యాసిపాత్రుడు, అలై గాలి రవికృష్ణ, యోగా గురువు పెంకే లోవరాజు, భరత్,అలై గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి నోచుకోని గిరిజన గ్రామం

## 20 ఏళ్లగా కేవలం రెండు కిలోమీటర్ల రహదారిని నిర్మించని ప్రభుత్వాలు.

## అనేక అవస్థలకు గురవుతున్న గిరిజన ప్రధానికం

ప్రజా భూమి రాజవొమ్మంగి



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం డి మల్లవరం రహదారిని నాయకులు గానీ అధికారులు గాని రెండు దశాబ్దాలుగా పట్టించుకోవడం లేదు. దీంతో ఆ రహదారిపై వెళ్లే గిరిజనులు ఎన్నో ఇక్కట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై మెటల్ వేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి ప్రజాప్రతినిధి పట్టించుకోకు లేకపోవడంతో ఈ రహదారి పరిస్థితి అధ్వానంగా ఉంది. ఈ రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు నడిచి వెళ్లే బాటసారిలు మెటల్ రోడ్డు ఉన్న రాళ్లు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా డి మల్లవరం నుంచి లబ్బర్తికి కి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారిని కూటమి ప్రభుత్వంలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మెటల్ రోడ్డుని రహదారిగా రూపుదిద్దాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ దుస్థితి లో ఉన్న డి. మల్లవరం రోడ్డు రాజవొమ్మంగి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల ప్రాంతంలో ఉంది. ఈ రహదారిపై అధికారులు ప్రయాణం చేస్తున్న డి. మల్లవారం రోడ్డున అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డి మల్లవరం నుండి లబ్బర్తీకి రెండు కిలోమీటర్ల సరైన రోడ్డు లేక 20 ఏళ్ల నుండి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ ఈ రోడ్డు నిర్మాణానికి వెంటనే ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానికుల ఇబ్బందులను గమనించాలని వెంటనే ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికుల బాధను పట్టించుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## విద్య ద్వారానే సమాజాభివృద్ధి
### -విద్యా సామాగ్రి పంపిణీలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మదర్ థెరిసా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య, రాత పుస్తకాలు, బెల్ట్, బూట్లు కిట్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో తమ చదువులను శ్రద్ధగా చదవాలని సూచించారు. విద్యార్థులు దేశానికి భవిష్యత్తు అని వారి అభివృద్ధి సమాజానికి చాలా ముఖ్య మని తెలియజేశారు. తల్లితండ్రుల ఆశయాలు అనుగుణంగా విద్యాభ్యాసం కొనసాగించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మోహన్, విద్యా కమిటి చైర్మన్ అపర్ణ, టీడీపీ నాయకులు ఆదిల్, ఇలియాజ్, శ్రీనివాసులు, షఫీక్, స్టోర్ షఫీ, అబ్దుల్, పి.డి. లోకనాథ్, బూత్ కన్వీనర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న జగన్నాథ రథయాత్ర -వాసవీ ధర్మశాలలో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు హిందూపురం ఇస్కాన్ కమిటీ సభ్యులు మాధవ ప్రభు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జగన్నాథ రథయాత్ర బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంచాల మారుతి, పామిశెట్టి శేఖర్, కేతా వెంకటేష్ మాట్లాడారు. పూరి జగన్నాథ రథయాత్ర పురస్కరించుకుని హిందూపురంలో కూడా జగన్నాథ రథయాత్రను నిర్వహించాలని ఇస్కాన్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ముద్దిరెడ్డిపల్లి చౌడేశ్వరి కళ్యాణమండపం నుండి రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అక్కడినుండి తెలుగు తల్లి సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, రైల్వే రోడ్డు మీదుగా వాసవీ ధర్మశాల వరకు కొనసాగుతుందన్నారు. వాసవీ ధర్మశాలలో 5 గంటలకు ప్రత్యేక భజనలు, 6 గంటలకు తులసి పూజ, ఏడు గంటలకు జగన్నాథ లీల ప్రవచనాల అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నామా రవి మోహన్ రాజ్, బండారు కిషోర్, మేస్త్రి గంగప్ప, నామ సంకీర్తన దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కమిటీ పదవి స్వీకరణ





ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని సాంస్కృతిక మండలి లో 2025 -26 సంవత్సరమునకు గాను నూతన రోటరీ క్లబ్ కమిటీ, నూతన ఇన్నర్ వీల్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ బి జి ఈ. కేశవరెడ్డి,పిడికి చిన్నపరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ సుమంత్ నంబూరి పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు నూతన రోటరీ క్లబ్,ఇన్నర్ వీల్ క్లబ్ వారిచే ప్రతిజ్ఞతో పాటు పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షులుగా డి. నాగభూషణ, కార్యదర్శిగా పి. విజయ భాస్కర్, కోశాధికారిగా కె నరేందర్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కమిటీలో చైర్మన్ సుమిత్ర రాజేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన కమిటీ వారిచే బాధ్యతలను స్వీకరింపజేశారు. ఇందులో అధ్యక్షులుగా డాక్టర్.జూకూరు సుమలత, కార్యదర్శిగా ఏ. లక్ష్మి, కోశాధికారిగా కె.రాజేశ్వరి, ఐ ఎస్ ఓ గా అంబటి అరుణశ్రీ, ఈ ఎస్ ఓ గా కె. పద్మ , ఆర్గనైజింగ్ ఆఫీసర్గా గట్టు నాగరత్న నూతన కమిటీకి ఎంపిక కావడం జరిగింది. ఈ ఇన్నర్ వీల్ కమిటీకి ముఖ్య అతిథులుగా సుమిత్ర రాజేష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కమిటీ వారు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని,వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టి మరింత ముందుకు వెళతా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయసింహ, రత్నశేఖర్ రెడ్డి, సోలిగాల్లా వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్ ,అంబటి సతీష్, పెద్దిరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రమేష్ బాబు, శివయ్య, బివిచలం,గట్టు హరినాథ్, పెద్దారెడ్డి, నాగరత్న, భాగ్యలక్ష్మి ,పద్మావతి, సంకారపు జయశ్రీ, సరస్వతమ్మ ,జగ్గా కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గానికి రాష్ట్రంలోని ఒక ప్రత్యేకత ఉంది
### పలువురికి సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉంది అని తెలుగుదేశం పార్టీ బలం బలగం కార్యకర్తలేనని తెలుగుదేశం పార్టీ పట్టణ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ తెలిపారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచనలు మేరకు గాంధీనగర్ సర్కిల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ పార్టీ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ హాజరు కావడం జరిగింది. పట్టణంలోని 40 వార్డులలో ఉన్నటువంటి వార్డుల అధ్యక్షులు వార్డు కమిటీ మెంబర్లు,కస్టర్ ఇంచార్జ్ లు యూనిట్ ఇంచార్జ్ లు,సెక్షన్ ఇంచార్జ్ లు తదితర వారితో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ,40 వార్డులకు గాను వార్డు కమిటీలను పట్టణ కమిటీలను పట్టణ అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని, వార్డులలో కష్టపడి పనిచేసిన వారికి వార్డు కమిటీలలో పదవులకు ఎంపిక చేసి తగిన గుర్తింపుని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.తదుపరి నియోజకవర్గంలోని ఏడు మందికి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్న ఏడుగురికి రూ.4,60,656 చెక్కులను కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పరిటాల శ్రీరామ్, ఆరోగ్యశాఖ మంత్రి కి కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఆంగ్ల అతిధి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు స్వీకరన ప్రిన్సిపాల్ ప్రశాంతి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోఆంగ్ల అతిధి అధ్యాపక పోస్టుకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపల్ వై.ప్రశాంతి మేడం తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ పోస్టు కు తగిన అర్హతలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలి అని, దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఈ నెల జూన్ 25వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందన్నారు.కావున ఆసక్తి కలిగిన వారు 25వ తేదీ లోగా కళాశాలలో వారి బయో-డేటా తో సంప్రదించాలన్నారు.

## విదేశంలో చిక్కుకున్న యువకుడుని సురక్షితంగా స్వదేశానికి రప్పించినిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



గత కొన్ని నెలల కిందట ఉపాధి కొరకు సౌదీ అరేబియాకు పట్టణానికి చెందిన సయ్యద్ ఫరూక్ వెళ్లడం జరిగింది. కానీ అక్కడ ఉపాధి లేకపోగా అనేక ఇబ్బందులు పడుతూ తినడానికి తిండి లేక, అనారోగ్యాల పడి ఇబ్బంది కావడంతో,ఆ క్షణంలో సయ్యద్ ఫారూఖ్ ఒక వీడియోను పంపడం జరిగింది. ఆ వీడియో వైరల్ కావడంతో, సమాచారం అందుకున్న నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు ద్వారా మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వెంటనే పంపడం జరిగింది. దీంతో ప్రభుత్వం చర్యలు తీసుకొని సౌదీ అరేబియా నుంచి ఇండియాకు సయ్యద్ ఫారూఖ్ ను మంత్రి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. పుట్టపర్తికి చెందిన ఓ ప్రైవేటు ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం కోసం నమ్మి సౌదీలోకి వెళ్లిన ఫారుక్ బలవంతపు గృహ పనులు చేయించడమే గాక ఆహారము నివాసము లేకుండా జీతాలు ఇవ్వకుండా నరకయాతన అనుభవించడం జరిగిందని బాధితుడు తెలిపారు. అంతేకాకుండా హరీష్ బాబుకు అప్పట్లోనే వీడియో ద్వారా వినిపించడం జరిగింది. మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రి తగు చర్యలు తీసుకొని విదేశాంగ మంత్రి,దేశ రక్షణ మంత్రి తదితరులతో చర్చించి చట్టపరంగా సయ్యద్ ఫరూకులు ధర్మవరంకు చేర్చడం జరిగింది. దీంతో సయ్యద్ ఫరూక్ మంత్రి కార్యాలయానికి వచ్చి మంత్రికి సెల్ ఫోన్ ద్వారా, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కు నేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు. జూన్ 22 కు భారతకు రాగా జూన్ 23న ధర్మారంలోకి రావడం జరిగిందని తెలిపారు. అనంతరం సయ్యద్ ఫరూక్ మాట్లాడుతూ, మంత్రి సహకారం లేకపోతే నేను జీవించే వాడినే కాదు అని నా జీవితాన్ని రక్షించిన ఆయన దేవుడు లాంటి వారు అని తెలిపారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, భారతీయుల భద్రత కోసం బిజెపి ప్రభుత్వం ఎప్పుడు నిలబడి ఉంటుందన్న దానికి ఇది ఒక ప్రత్యక్ష సాక్షము అని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా అంబటి అరుణశ్రీ పదవీ బాధ్యతలు స్వీకరణ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా బిజెపి పార్టీకి చెందిన అంబటి అరుణశ్రీ పదవి బాధ్యతలను, మార్కెట్ యాడ్ కార్యాలయంలో స్వీకరించారు. వీరితోపాటు17 మంది సభ్యులు కూడా పదవీ బాధ్యతలను స్వీకరించారు. చైర్మన్ గా అంబటి అరుణశ్రీ తో పాటు వైస్ చైర్మన్ గా ఎం.అయ్యప్ప, సభ్యులుగా కె. అచ్చమ్మ,సాకే ఓబులేష్,సి. రాములమ్మ, కె. నాగార్జున, కె. రవీంద్ర, కె. సాంబశివ నాయక్, బి. వాణి, ఎం. నాగమణి, ఎన్.ఆజాద్ బాబు, టి. రాఘవరెడ్డి, వి.నాగూర్ బి,జి. పద్మనాభన్, టి. నాగలక్ష్మి, పి ఏ సి ఎస్ అధ్యక్షులు గొట్లూరు గ్రామం, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి ధర్మవరం, స్పెషల్ ఆఫీసర్ ధర్మవరం మున్సిపాలిటీ, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ తదితరులు బాధ్యతలను స్వీకరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తాము అహర్నిశలు కృషిచేసి అందరికీ న్యాయం చేకూర్చితామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు అంబటి సతీష్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి -సమ్మె నోటీసు అందజేసిన సిఐటియు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ వి.ఆర్ రాము మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో గత 35 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు వారసత్వం మేరకు పారశుద్ధ్య పనులు చేస్తూ పట్టణ సుందరీకరణకు సేవలందిస్తున్నారని తెలిపారు.అయితే ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టం ప్రకారం పర్మినెంట్ చేయాలని చట్టాలు ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకుని కార్మికులను పర్మిట్ చేయడం లేదని వాపోయారు. అలాగేసుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాల అన్ని రంగాల కార్మికులకు అమలు చేయాలని తీర్పులు ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. 20 నుండి 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసినప్పటికీ రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క నయా పైసా కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చనిపోయిన తర్వాత మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేని దుస్థితిలో మున్సిపాలిటీలు ఉండడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. చనిపోయిన, రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ సభ్యులకు ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని, ఉన్నంతకాలం వెట్టిచాకిరి చేయించుకోవడం కార్మికులను బానిసలుగా చూడడం తప్ప కార్మిక సేవలను గుర్తించడం లేదని పేర్కొన్నారు. ఆయా సమస్యలపై మంగళవారం నుండి హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట రిటైర్డ్ అయిన, చనిపోయిన వారి కుటుంబాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని రిలే దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే జులై 9వ తేదీన ఆలిండియా కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మె నోటిస్ కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి జగదీష్, కోశాధికారి రామచంద్ర, సంయుక్త కార్యదర్శి రామాంజనప్ప, ఉపాధ్యక్షులు చంద్ర, నాయకులు బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి అడ్డంగా మెట్లు-రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ అధికారులకు కళ్ళు కప్పి ఓ వ్యక్తి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం సిమెంట్ రహదారిపైన ఐరన్ మెట్లు ఏర్పాటు చేసిన సంఘటన ప్రైవేటు బస్టాండ్ సమీపంలో వెలుగు చూసింది. ఒకవేళ మున్సిపల్ అధికారులు చూసినా ఏమి చేస్తారులే అన్న ధీమాతో స్థానికుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హిందూపురం పట్టణంలోని ప్రైవేట్ బస్టాండ్ సమీపంలో వాణిజ్య సముదాయ భవన యజమానులు అక్రమంగా బిల్డింగ్ పైభాగానికి వెళ్లడానికి కింది భాగంలోఉన్న రహదారిపైనే ఇనుప మెట్లు ఏర్పాటు చేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు స్థానికులు వాపోతున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన మెట్లు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో అటు, ఇటు వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రహదారిపై వచ్చే వ్యక్తులకు మెట్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. నిత్యం రద్దీగా ఉండే రహదారికి అడ్డంగా రాత్రికి రాత్రే ఇనుపమెట్లు ఏర్పాటు చేయడంతో రాకపోకల ప్రజలతోపాటు వాణిజ భావన సముదాయంలో ఉన్న దుకాణదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన మెట్లను తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## లేపాక్షి లో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు.
### యువత ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి.
### బిజెపి మండల కన్వీనర్ నరసింహ మూర్తి.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్లో దేశం కోసం ప్రాణాలను అర్పించిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా పోరాటం చేసిన ప్రథమ వ్యక్తి ముఖర్జీ అన్నారు నాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ను వ్యతిరేకించి భారతీయ జనసంఘ పార్టీ స్థాపించారు అన్నారు. దేశానికి రెండు రాజ్యాంగాలు ఉండ కూడదన్న నినాదంతో సత్యాగ్రహాన్ని ప్రారంభించారన్నారు. భా. అట్టి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిమూర్తి, చంద్రశేఖర్, నీరు గంటి ఆంజనేయులు, రాజు, నాగరాజప్ప,తిప్పన్న, కుమార్,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## వి జెడ్ పి పాఠశాల ముందున్న ప్రభుత్వ భూమి లో పేదలకు పట్టాలివ్వాలి

### సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రానికి సమీపంలోని బిజెపి పాఠశాల ముందు భాగంలో బయన్నపల్లి రహదారికి ఆనుకొని ఉన్న 279 సర్వే నెంబర్లోని 58 సెంట్ల ప్రభుత్వ భూమిని ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లేపాక్షి మండలంలో కంచి సముద్రం పొలంలోని ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలివ్వాలన్నారు. కేవలం పట్టాలతో సరిపెట్టక ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రభుత్వమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టాలివ్వకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కొనసాగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి
### -మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సోమవారం పదోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీలు నిర్వహించాలని నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, తొలుత అర్హత కలిగిన వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన అనంతరం బదిలీల ప్రక్రియ నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించాలని, మాతృ శాఖలలో జాబ్ చార్ట్ కల్పించి పదోన్నతులు కల్పించాలన్నారు. అదే విధంగా సొంత మండలాల్లో పని చేసుకొనేలా జి.వో.నెం.5 సవరించాలని కోరారు. దీనికి తోడు నోషనల్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని, 9 నెలల బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని త్వరితగతిన అందజేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో ఆయా డిమాండ్లను పరిష్కరించాలని ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివరాజ్, దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ, ఇతర సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు శరణ్, బాబా ఫక్రుద్దీన్, జి.రమేష్, షబ్బీర్, శిల్పారెడ్డి, గౌతమి, సౌజన్య, రాజేశ్వరి, తదితర ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 5ను రద్దు చేయాలి

### ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన సచివాలయ ఉద్యోగులు

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 5 తో సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులకు గురవు తున్నారని వెంటనే జీవో నెంబర్ 5 ను రద్దు చేయా లని సచివాలయ ఉద్యోగులు ఆర్డిఓ చిన్నయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది బదిలీల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలలో స్వంత రెవిన్యూ మండలంలో పని చేయకూడదు అనే నిబంధన ను తొలగించి అందరికీ స్వంత రెవిన్యూ మండలంలో, స్వంత రెవిన్యూ మండలానికి సంబందించిన మున్సిపాలిటీల్లోనే బదిలీ అవకాశం కల్పించాలని అలాగే మున్సిపాలిటీల విషయం లో మునిసిపాలిటిని యూనిట్ గా తీసుకోకుండా సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని 5 సంవత్స రాలు పదవీ కాలం పూర్తి చేసుకున్న వారికి అదే మునిసిపాలిటి పరిధిలోనే ఒక సచివలాయం నుండి మరొక సచివాలయానికి బదిలీలు చేపట్టా లని, గ్రామ వార్డు సచివాలయం సిబ్బందికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం పై కొన్ని రోజుల క్రిందట పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మండల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి లకు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్ డిమాండ్


ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని సుందరయ్య భవనంలో స్మార్ట్ మీటర్ల స్టిక్కర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉన్నదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు సాలా గోవింద్, హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.

## చిలుక ఆకారంలో మామిడి కాయలు

ప్రజాభూమి, చక్రాయపేట



చక్రాయపేట మండలంలో ఓ వింత ఘటన చోటు చేసుకుంది. మండలంలోని ముద్దప్పగారి పల్లెలో మూలంరెడ్డి. సిద్ధారెడ్డి అనే రైతు పొలంలో మామిడి తోటలో పంచదార చిలక ఆకారంలో రెండు మామిడి కాయలు కనిపించాయి. చెట్టుకు కాసిన రెండు మామిడి పండ్లు పంచదార చిలక ఆకారంలో ముక్కు, తోక సహా ప్రత్యేక రూపాన్ని పొందినట్లు కనిపించాయి. ఇది చూసిన గ్రామస్థులు ఆశ్చర్యంతో తిలకిస్తున్నారు. ప్రకృతిలో ఇలా అరుదైన ఆకారంలో పండ్లు ఏర్పడటం చాలా అరుదు.

## గొప్ప దేశ భక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో భారత దేశం నుండి కాశ్మీర్ ను విడదీస్తూ తెచ్చిన ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని కోరుతూ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన పదవికి రాజీనామా చేసి ఒకే దేశంలో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు (ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధన్, దో ప్రధాన్ నహీ చలేంగే) అంటూ నినాదించిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అఖండ భారతదేశం కోసం బలిదానం అయిన వ్యక్తి ముఖర్జీ అని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ముఖర్జీ గారి కలలను నిజం చేస్తూ నరేంద్రమోడీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ఆర్టికల్ 370 ని రద్దు చేసి కాశ్మీర్ ను భారత భూభాగంలో కలపడం జరిగిందని అన్నారు. సమైక్య భారతం కోసం తన ప్రాణాలను తృజించిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని బలిదివాన్ దివస్ గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుష్మా, మండలశాఖ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చరణ్, ప్రసాద్, దొంతు సంతోష్ , సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామునికి నిజమైన భక్తుడు త్యాగరాజ స్వామి

ప్రజాభూమి, వేంపల్లె



శ్రీ రాముని కి నిజమైన భక్తుడు త్యాగరాజ స్వామి అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లి లో త్యాగరాజ స్వామి కమిటీ ఆధ్వర్యం లో త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కర్నాటక, శాస్త్రీయ సంగీతానికి మూల స్తంభం అన్నారు. త్యాగయ్య భూలోక నారద మహర్షి అని కీర్తించారు. 96 కోట్ల సార్లు రామ నామం జపించాడని, నిధి చాల సుఖమా లేక రాముని సన్నిధి సేవ సుఖమా అని అంటే రాముని సన్నిధి సేవ సుఖం అన్నారని తెలిపారు. 24 వేల కృతులు చర్చించారని, 205 రాగాలు సృష్టించారని అన్నారు. సంగీత, సాహిత్య రసజ్ఞుల హృదయాలలో త్యాగయ్య చిరంజీవిగా వున్నారని తులసి రెడ్డి అన్నారు.



ఈ కార్యక్రమంలో రత్నమయ్య, హరికృష్ణ, శివ, రామకృష్ణ, రామాంజనేయులు, రవీంద్రనాధ రెడ్డి, బండారు వెంకటేష్, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రాజు, మాబు తదితర త్యాగరాజ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## చీని రైతులను దళారులు మోసం చేయవద్దు: గిట్టుబాటు ధర లేక కుదేలు అవుతున్నరైతులు

### మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

చీని రైతులు గిట్టుబాటు ధర లేక కుదేలు అవుతు న్నారు అని ఉమ్మడి కడప జిల్లాలో 62,792 ఎక రాలలో చీని పంట సాగులో ఉంది అని అందులో పులివెందుల నియోజకవర్గం లో పెద్ద ఎత్తున చీని పంట సాగులో ఉంది అని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరా మిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న చీని కాయల సవాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు చిని రైతులను మోసం ఆయన అన్నారు.ఎకరాకు సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి అవుతున్న రైతు వాటిని లెక్కచేయకుండా అప్పు చేసి సమయానికి క్రిమి సంహారక మందులు, ఎరువులు వాడి పంటను రైతులు పండిస్తున్నారు అన్నారు. అయితే పంట చేతికి వచ్చే టయానికి మార్కెట్లో గిట్టుబాటు ధర లేకుండా పోవడానికి గల కారణమేమని వ్యాపార స్తులను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదిలో చీని కాయలు ధర టన్ను 50 వేల నుండి 60 వేల వరకు ధర పలికితే, ఈ ఏడాది టన్ను ఫస్ట్ క్వాలిటీ 20వేల నుండి 21వేల వరకు కలుపుతుందని ఇందులో ఉన్న లోపం ఏమి అని దళారులను అడిగి తెలుసుకున్నారు. దళారులు తోటల దగ్గర చీని కాయలు కొంటె పది టన్నులకు రెండున్నర టన్ను సూటు అడుగుతున్నారని ఆ విధంగా వారికి



ఇచ్చినా కూడా 8000 రూపాయలు ఇంకా రైతుల కు లాభం వస్తుందన్నారు. పైన మార్కెట్ 30000 రూపాయలు పైన ఉంటే ఇక్కడ ఎందుకు ఇంత తక్కువ పాట పాడుతున్నారని ఆయన వారిని ప్రశ్నించారు. జీని రైతులు పులివెందులకు మార్కెట్కు తీసుకువస్తే కాయలు సరిగా లేవని వారికి ఇష్టమొచ్చిన రేటు పాట పెట్టి ఛీ నీ కాయల రేటు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. మార్కెట్కు తీసుకొస్తే సూట్ లేకుండా తీసుకుంటున్నారే కానీ దళారులు రేటు ఎక్కువ పెట్టడం లేదన్నారు. కనీసం టన్ను 50 వేలు పోతినే అంతో ఇంతో రైతుకు మిగులుతుందే తప్ప 15, 20 వేలు పోతే రైతులకు అప్పులు తప్ప మిగిలేది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ విధంగా రేటు పలికితే పెట్టిన పెట్టుబడులు రాకపోవడం దేవుడెరుగు కానీ ఇంకా అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నా రు. వచ్చే ఆదివారం టిడిపి పులివెందుల నియోజ కవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి తో దళారులకు ,రైతులకు సమావేశం నిర్వహించి రేట్లపై చర్చ జరుపుదామ న్నారు. అలాగే



ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామన్నారు.

**దళారులు మమ్మల్ని మోసం చేస్తున్నారు,**

**రైతు సారెడ్డి గంగాధర్ రెడ్డి, లింగాల మండలం ఇప్పట్ల గ్రామం**

దళారులు ఢిల్లీ నుండి వచ్చిన వ్యాపారస్తులను మార్కెట్లోకి రానీకుండా సొంతంగా పాట పాడి సాయంత్రానికి ఢిల్లీ లారీలకు లోడ్ ఎత్తిస్తున్నార న్నారు అని రైతు సారెడ్డి గంగాధర్ రెడ్డి వాపోయారు.

**మాకు న్యాయం చేయండి**

**రైతు పోచం రెడ్డి రఘునాథ్ రెడ్డి లింగాల మండలం**

ఇప్పట్ల గ్రామంపంట బాగా పండి అప్పులు తీరుతాయని ఆనందంలో ఉన్న సమయంలో చీనీ కాయల ధర మార్కెట్లో పతనం కావడంతో చీని కి పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని, మాకు న్యాయం చేయాలని రైతు పోచం రెడ్డి రఘునాథ్ రెడ్డి వాపోయారు.

## పోరుమామిళ్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ లక్ష్యం



### ఘనంగా సిపిఐ 10వ మండల మహాసభ ర్యాలీ



ప్రజాభూమి పోరుమామిళ్ల: నిరంతరం ప్రజా సమస్యలేయంగా ఉద్యమమే ఊపిరిగా సిపిఐ 10 వ మండల మహాసభ లో పాలక ప్రభుత్వాలపై మండిపడ్డ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి అనంతరం సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేసి మండల సమావేశం ప్రారంభించడం జరిగింది అనంతరం సంపాదన సృష్టించే శ్రమజీవులను విశ్రమించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని ప్రజా రజక పరిపాలన అందించే పాలకులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఈ దేశంలో సిపిఐ పురుడు పోసుకొని 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో రవికుమార్ అధ్యక్షతన పదవ మండల మహాసభ ప్రారంభానికి సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పాలకులు మారుతున్న ప్రజల తలరాతలు మారడం లేదని నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో సరైనటువంటి రోడ్లు నీళ్లు కరెంటు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అందుకే మండల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం విధులు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాలలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రతి పార్టీ సభ్యుడు ఉద్యమించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కోరారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయి ఈ మహాసభలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారురాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని చెప్పినప్పటికీ దాని యొక్క విధి విధానాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ఈ నియోజకవర్గంలో అధికభాగం 100 ఎకరాల ప్రభుత్వ భూములు అధికార పార్టీ అన్యాయులు అనుభవిస్తున్నారు తప్ప ఏ ఒక్క పేదవాడికి గాని వ్యవసాయ కూలి గాని దళితులకు గాని భూములు ఇచ్చిన దాఖలాలు లేవని మండలంలో కొన్ని గ్రామాలలో పట్టాలు ఇచ్చి కూడా లబ్ధిదారులకు చూపించండి పరిస్థితి ఉందని అందుకే గ్రామీణ ప్రాంతాల లో నివసించే ప్రతి పేదవాడికి అన్ని సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం సిపిఐ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు, పివి రమణ, కోడూరు కేశవ,బాలు, పివి రమణ, సఫా, పేరయ్య, చెన్నయ్య, ఫిరోజ్, నాగరాజ్, ప్రసాద్, సునీల్,నాగేశం, ఇమ్మానియేల్, అధిక సంఖ్యలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొన్నారు.

## యువత పోరు విజయవంతం

### : వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థులు, యువత పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య దోరణిని ప్రశ్నిస్తూ వైసీపీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన యువతపోరు విజయవంతం అయ్యిందని వైసిపి పులివెందుల నియోజకవర్గం యువజన విభాగము అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి ,విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు అన్నారు. కడప కలెక్టర్ కార్యాలయం దగ్గర మీడియాతో మాట్లాడుతూ కడపలోని కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున విద్యార్థులు,వారి తల్లిదండ్రు లు, యువకులు ఈ ఆందోళనల్లో స్వచ్ఛందంగా భాగస్వాములయ్యారని వెల్లడించారు. మొద్దు నిద్రలో ఉన్న పాలకుల కళ్ళు తెరిపించేలా చేపట్టిన ఈ కార్యక్రమం కూటమి సర్కార్ గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు.

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి మూలవిరాట్ దర్శనం భక్తులకు కల్పించండి

### - గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



గండి క్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని పునః ప్రతిష్ట మరియు శ్రావణమాస మహోత్సవ ఏర్పాట్ల పై జిల్లా యంత్రాంగంతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కడప కలెక్టర్ కార్యాలయం నందు గ్రీవెన్స్ సెల్ లో డీఆర్వో విశ్వేస్వర నాయుడు కు వినతిపత్రం అందజేసినట్లు గండి దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు . గండి క్షేత్రం ఆలయాన్ని పునః ప్రారంభం చేసి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని భక్తులకు మూలవిరాట్ దర్శనం కల్పించాలని ఆయనను కోరారు. అనంతరం గండి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణతేజ మాట్లాడుతూ అక్టోబర్ 21, 2021వ సంవత్సరం ప్రధాన ఆలయమును పూర్తిగా రాతితో నిర్మించవలెనన్న గొప్ప సంకల్పంతో, ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమునకు, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూ. 28 కోట్లు సి.జి.ఎఫ్. గ్రాంటు ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులలో రూ. 20 కోట్లు ప్రధాన ఆలయమునకు, మిగతా రూ. 8 కోట్లు తూర్పు, పశ్చిమ, దక్షిణ రాజ గోపురములకు, ఆలయ ప్రాకారమునకు మరియు ఫ్లోరింగ్ పనులకు కేటాయించారని తెలిపారు. ప్రధాన ఆలయమునకు సంబంధించి కేటాయించిన రూ. 20 కోట్ల రూపాయలతో, స్వామివారి గర్భాలయం, అంతరాలయం, మహా మండపం మరియు విమాన గోపుర శిఖరం నిర్మించారని తెలిపారు. ప్రస్తుతం కేవలం ద్వీపస్తంభ స్థాపన, ఒంటె వాహనం మరియు బలిపీఠం పనులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గత ఆరు నెలల నుండి, ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి పాలకమండలి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయమై అన్ని రాజకీయాల పార్టీల పెద్దలు ఆలయాన్ని సందర్శించి పునః ప్రతిష్ట కార్యక్రమం త్వరగా చేయవలసిందిగా కోరడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ గత నెలలో ఆలయాన్ని సందర్శించి పునః ప్రతిష్టకు అవసరమైన పనులు చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని, కానీ వాటికి సంబంధించి ఎటువంటి పురోగతి లేదని అన్నారు. వచ్చే నెల జూలై 25వ తేదీ నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఈ శ్రావణమాసంలో కనీసం 10 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. వారికి శ్రీ వీరాంజనేయ స్వామి మూలవిరాట్ దర్శన భాగ్యం కలిగేలా సత్వర చర్యలు తీసుకోవాలని కోరినట్లు గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు.

## అనంతలో గర్జించిన యువత

### కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం సమర్పణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.. ఉద్యోగం పోయింది'.., కల్లబొల్లి మాటలొద్దు..మాకు ఉద్యోగాలు కావాలి.., లోకేష్కు ఉద్యోగం వచ్చే..మా ఉద్యోగం పోయె.., 'రూ.3 వేల నిరుద్యోగ భృతి ఏదీ?'.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. యువత పోరుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్కుమార్రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు రమేష్రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్గౌడ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని నేతలు మండి పడ్డారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఏడాది గడిచినా ఒక్క నిరుద్యోగికి కూడా రూ.3 వేల నిరుద్యోగ భృతి అందలేదన్నారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయి రూ.7200 కోట్లు అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన కార్యక్రమం సొంత మండలాల్లోనే బదిలీ చేయాలని డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను సొంత మండలాల్లో, సొంత మున్సిపాలిటీల్లోనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్కాపురం మున్సిపాలిటీలో ఈరోజు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, జీవో నెం. 5 వల్ల ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, సొంత ప్రాంతాల్లో ఉద్యోగం చేసే హక్కు అందరికీ ఉండాలన్నారు. వార్డు/గ్రామస్థాయి అధికారులకు సొంత మండలాల్లో పనిచేయకూడదనే నిబంధనపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు."తక్కువ జీతాలు, ఎక్కువ పని" అనే వాస్తవ పరిస్థితిని ఉద్యోగులు వివరిస్తూ, రికార్డు అసిస్టెంట్‌ల కంటే తక్కువ పే స్కేల్ కలిగి ఉన్నవారిని ఇతర మండలాలకు పంపడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కుటుంబాలతో విడిపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.అంతేగాక, ఇప్పటివరకు రెండు నోటిఫైడ్ ఇంక్రిమెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 2.4 లక్షల వాలంటీర్ల పని భారాన్ని ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు మోస్తున్నారని, వారు నిత్యం వివిధ శాఖల సర్వేలు, డేటా ఎంట్రీలు, నిబంధనల ప్రకారం నివేదికలు సమర్పించడంలోనిమగ్నమవుతున్నారని తెలిపారు.ఆరు సంవత్సరాలుగా సేవలో ఉన్నప్పటికీ, కొన్ని శాఖల్లో ప్రమోషన్‌లు లభించలేదని, మిగతా శాఖల్లో కూడా ప్రగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్‌లు ఇచ్చిన అనంతరం రేషనలైజేషన్ చేస్తే ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశముందని సూచించారు.

## జనసంఘ అధ్యక్షులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పాత బస్టాండ్ నందు బీజేపీ నాయకులు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీనియోజక వర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశంలో ఇద్దరు ప్రధానులు రెండు జెండాలు రెండు చట్టాలు ఉండకూడదు అంటూ శ్యాం ప్రకాష్ గారు పోరాటాలు చేశారని దేశ సమైక్యత కోసం శ్యాం ప్రకాష్ ముఖర్జీ గారు ప్రాణాలు అర్పించారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత అని కొని ఆడారు నేటి యువత శ్యాం ప్రసాద్ ఒకర్జి గారిని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం దేశం అభివృద్ధి కోసం వారి అడుగుజాడలలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మిపట్టణ అధ్యక్షులు ఆంజనేయులు రామకృష్ణ శివప్రసాద్ ఏ సుబ్బారావు జి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రమణయ్యగారిపల్లి రోడ్డుకు మరమ్మత్తులు..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, వల్లివేడు క్రాస్ రోడ్డు నుండి రమణయ్యగారిపల్లి వరకు గుంతలమైన రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. టిడిపి నేత షాజన్ భాష ఆధ్వర్యంలో పి కే బి వారి సహకారంతోసోమవారం రమణ య్య గారి పల్లి లో రోడ్డులోని గుంతల నుగ్రావిల్ తో రోడ్డును మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా రమణయ్యగారి పల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు షాజన్ భాష మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్ఫూర్తితో వాహనదారుల సౌకర్యార్థం కోసం,మామిడి రైతుల రవాణాకు ఇబ్బంది లేకుండా పీ.కే.బి వారి సహకారంతో గుంతల రోడ్డుకు మరమ్మత్తులు చేపించడం జరిగిందని పేర్కొన్నారు.పలువురు వాహనదారులు,ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

## ఉపాధ్యాయబదిలీలనుపారదర్శకంగానిర్వహించినవిద్యాశాఖ..!

### మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయులు..

ప్రజాభూమి,చంద్రగిరి:



రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ విజయవంతంగా చేసినటువంటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చంద్రగిరి నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గంలోని ఉపాధ్యాయ సంఘల నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జగదీష్, సురేష్ లుసంయుక్తముగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాలకి బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన అన్ని విషయాలని ఉపాధ్యాయ సంఘాలతో పలుమార్లు చర్చించి బదిలీల ప్రక్రియని పారదర్శకంగా విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కొన్నిఅంశాల్నిజనవరి సంక్రాంతిపండుగకినారావారి పల్లి కి వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని చొరవతో తెలియజేశామన్నారు. ఆ సూచనలను ( అంశాలను) పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల జీవో జారీ చేసి, అత్యంత పారదర్శకంగా బదిలీల ప్రక్రియ పూర్తి చేసినందుకు ఉపాధ్యాయులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికిప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయులు జగదీష్ ,హరికృష్ణ, రామిరెడ్డి, నాధముని, రూపకుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, టి.పి. నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల మందుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపులను మార్కాపురం మండల వ్యవసాయ అధికారీ కె. బుజ్జి బాయ్ తనిఖీలు చేయడం జరిగింది. రైతులు కొనుగోలు చేసినటువంటి ప్రతి ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలు రైతులకి రసీదు రూపంలో బిల్ ని ఇవ్వవలెను . అదేవిధంగా ప్రభుత్వము నిర్ణయించినటువంటి రేట్ల కంటే ఎక్కువ ధరలకు నకిలీ విత్తనాలను అమ్మరాదని, ఒకవేళ అమ్మిన ఎడల కటిన చర్యలు తీసుకోబడును అని ఫర్టిలైజర్ షాపు డీలర్లుకి మండల వ్యవసాయ అధికారీ బుజ్జి బాయ్ సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మార్కాపురం మండలంలోని శ్రీ హరి ట్రేడర్స్, గ్రోమోర్ లని తనిఖీలు చేయడం జరిగింది. అని ఆమె అన్నారు

## మార్కాపురం జిల్లాను త్వరితగతిన ప్రకటించాలి

### కర్నూలు జిల్లాలోని (శ్రీశైలం-సున్నిపెంట) మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి.

ప్రజాభూమి మార్కాపురం



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా పశ్చిమ ప్రకాశం మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను త్వరితగతిన ప్రకటించాలని కోరుతూ మార్కాపురం జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు,ప్రముఖ న్యాయవాది నూతలపాటి దేవరాజ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ ఆధ్వర్యంలో సోమవారం న సబ్ కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన అధికారి కి పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపూర్ జిల్లాను వెంటనే ప్రకటించాలని కోరారు.మార్కాపూర్ జిల్లా సాధన సమితి జిల్లా సాధన కోసం గత 10 సంవత్సరాలనుండి నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని తెలిపారు..కాబోయే మార్కాపురం జిల్లాలో కర్నూలు జిల్లాలోని (శ్రీశైలం- సున్నిపెంట )మండలాన్ని కలపాలని డిమాండ్ చేశారు..శ్రీశైలానికి వెళ్లడానికి దోర్నాల పట్టణం గుండానే వెళ్లాలి కాబట్టి శ్రీశైలాన్ని కలపాలని తెలిపారు..ప్రస్తుత పల్నాడు జిల్లాలోని వినుకొండ పట్టణాన్ని కాబోయే మార్కాపురం జిల్లాలో కలపాలన్నారు..మార్కాపురం పట్టణం నుండి వినుకొండ పట్టణం కేవలం 70 కిలోమీటర్ల దూరంలోనే ఉందన్నారు..మార్కాపూర్ జిల్లాలో వినుకొండ పట్టణం ను కలపడం ద్వారా నైసర్గికంగా,భౌగోళికంగా, సాంస్కృతిక పరంగా దగ్గరి పోలికలతో ఉంటుందన్నారు.. మార్కాపూర్ డివిజన్లోని పశ్చిమ ప్రాంతం మొత్తం అటవీ ప్రాంతం అయినందువల్ల అత్యధిక సంఖ్యలో పి.టి.జి చెంచు గిరిజనులు అత్యంత దినావస్థితిలో ఉండి,చెంచు గిరిజనులు అంతరించిపోయే దశలో ఉన్నారన్నారు..వారిని కాబోయే మార్కాపురం జిల్లాలో కలిపి షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు..మార్కాపురం జిల్లా ప్రకటన చేస్తే పశ్చిమ ప్రకాశ జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు..ఈ కార్యక్రమంలో వ్మార్కాపురం జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు,ప్రముఖ న్యాయవాది నూతలపాటి దేవరాజ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత సమగ్రతల కోసం ప్రాణాలను అర్పించిన నిస్వార్థ దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ

### డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి...బిజెపి రాష్ట్ర నాయకులు.

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం.దేశసమైక్యత,సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశభక్తుడు,జనసంఘ్వ్యవస్థాపకుడు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదానం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రామచంద్ర రెడ్డి తన కార్యాలయం లో ఆ మహనీయుడి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా ఏలూరి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలను,త్యాగాన్ని స్మరించుకోవడం జరిగిన్నారు.. మేము డాక్టర్ అఫ్ ఫిలోసోఫీ చేస్తున్న సమయంలో ఎంతో ప్రతిష్టాత్మక శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఫెలోషిప్ ద్వారా మాలాంటి రైతు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులెందరు ఆ మహనీయుడి పేరు మీద వచ్చిన ఫెలోషిప్ ద్వారా పరిశోధనలు పూర్తి చేసుకోవడం జరిగిందని డాక్టర్.ఏలూరి రామ చంద్రారెడ్డి తెలిపారు

## చంద్రగిరిలో జనసంగ్ వస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జనసంఘ్ 'వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతినిసందర్భంగాబిజెపి నాయకులు ఆయన చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట మునిపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రముఖ జాతీయ వాద నేతలలోముఖ్యుడుశ్యామ్ ప్రసాద్ ముఖర్జీ1951భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి, దేశంలో 'తొలి హిందూ వాదరాజకీయ పార్టీని స్థాపించిన నేతగా గుర్తింపు పొందాడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శికే. వెంకట ముని తెలిపారు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగాఎ నిచేసినఅశుతోష్ ముఖర్జీ కుమారుడైనశ్యాం ప్రసాద్ ముఖర్జీ కలకత్తాలోని ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించిప్రారంభంలో కాంగ్రెస్ వాది గానే రాజకీయ జీవితం ఆరంభించారు.స్వాతంత్ర్యానికి పూర్వంజవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోనిమధ్యంతర ప్రభుత్వంలోపరిశ్రమల మంత్రిగా పనిచేశారన్నారు. మాజీ జిల్లా బిజెపి అధ్యక్షులు టి సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రజా అనే నినాదంతో ఎలుగెత్తి చెప్పారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణం గా ప్రతి ఒక పథకం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూడాలని కోరారు. అలాగే శ్యాం ప్రసాద్ ముఖర్జీ యొక్క బలిదానం ఏ విధంగా జరిగినది విషయాన్ని కార్యకర్తలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ముని గంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి ఏ ప్రసాద్, కాకిమాను మునిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ యాదవ్,జిల్లా కార్యదర్శి దీన దయాల్ నాయుడు, సంగీతం దొరస్వామి , మోహనరాజు, దొరస్వామి నాయుడు, ఇందు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ :ముఖ్యఅతిథిగా సిఐ జయచంద్ర

ప్రజాభూమి, తిరుపతి



ప్రతి ఒక విద్యార్థి క్రమశిక్షణ కలిగి, ఒక్క లక్ష్యంతో చదువుకోవాలని అర్బన్ సిఐ జయచంద్ర అన్నారు.మన సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాయం హరినాథ్ రెడ్డి,మనోశాస్త్ర హాస్పిటల్ అధినేత ఎంపీ యాదవ్ సహకారంతో పాఠ్యపుస్తకాలు వితరణ తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్య పురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర చేతుల మీద విద్యార్థులకు స్వీట్లు, విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ లోకనాథం, ఉపాధ్యాయురాలు శోభ, పాఠశాల చైర్మన్ నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండల హౌసింగ్ ఏఈగా నరేష్

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి మండల హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా నరేష్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. నరేష్ లేపాక్షి మండలంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్నారు. నరేష్ పదోన్నతి పై లేపాక్షి హౌసింగ్ ఏఈ గా ఉన్నతాధికారులు నియమించడంతో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, లబ్ధిదారులు, ప్రజల సహకారంతో బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

## భూమి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి, పుట్లూరు.



మండల కేంద్రంలో ఈ నెల 13 వ తేదిన కుక్కల దాడిలో చిన్న బొజ్జన్న గారి శ్రీనివాసులుకు చెందిన 37 గొర్రెలు మృతి చందడం జరిగినది.ఈవిషయం తెలుసుకున్న, భూమిరెడ్డి గారి కుటుంబ సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలిచి 55000 వేల రూపాయలు అర్థిక సహాయాన్ని భూమిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున సభ్యులు భూమిరెడ్డి వాసుదేవరెడ్డి , పెద్దనారాయణ రెడ్డి చెతుల మీదుగా అందించారు.ఇలాంటి బాధాకరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించినందుకు గాను భూమిరెడ్డి కుటుంబానికి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన గ్రామ సర్వేయర్లు

ప్రజాభూమి, పుట్లూరు

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పైన పుట్లూరు మండల తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారికి సోమవారం పుట్లూరు మండలంలోని అందరూ గ్రామ సర్వేయర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలంలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలని మరియు అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలని కోరుతున్నాం మరియు మాకు సర్వీసు లోకి జాయిన్ అయ్యి 6 సంవత్సరాల అయిన ఇప్పటి పదోన్నతి మరియు టెక్నికల్ పే ఇవ్వలేదు కావున మాకు మా న్యాయపరమైన విన్నపాలు పరిష్కారం చూపే వరకు పెన్ డౌన్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేయడం జరుగుతుందని సర్వేయర్లు తెలిపారు.



## చంద్రగిరి మార్గంలో 4గురు స్మగ్లర్లు అరెస్టు..! 15ఎర్రచందనందుంగలతోపాటు కారు స్వాధీనం..

### -కారులో అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్..

ప్రజాభూమి, చంద్రగిరి:




చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, రవాణా చేస్తున్న కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జె. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం రాత్రి భాకరాపేట రేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమెట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి ఆగిపోయింది. ఇంకా అందులోని వ్యక్తులు కారు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి, వారిని చుట్టుముట్టారు. కారులో చూడగా 15 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



# బదిలీ పై వెళ్తున్న పిఐబీ ఆడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి ఆత్మీయ వీడ్కోలు సన్మాన దృశ్యాలు





















